::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (24.11.2020)

01. పల్లవి : ఇందరికి నభయంబు లిచ్చుచేయి ।
కందువగు మంచి బంగారు చేయి ॥ ॥ ఇందరికి ॥

02. చరణం : వెలలేని వేదములు వెదకి తెచ్చినచేయి ।
చిలుకు గుబ్బలి కింద చేర్చు చేయి ।
కలికి యగు భూకాంత కౌగిలించిన చేయి ।
వలనైన కొనగోళ్ళ వాడిచేయి ॥ ॥ ఇందరికి ॥

03. చరణం : తనివోక బలిచేత దానమడిగిన చేయి ।
ఒనరంగ భూదాన మొసగు చేయి ।
మొనసి జలనిధి యమ్ముమొనకు దెచ్చిన చేయి ।
ఎనయ నాగేలు ధరియించు చేయి ॥ ॥ ఇందరికి ॥

04. చరణం : పురసతుల మానములు పొల్లసేసిన చేయి ।
తురగంబు బరపెడి దొడ్డచేయి ।
తిరు వేంకటాచలాదీశుడై మోక్షంబు - ।
తెరువు ప్రాణుల కెల్ల తెలిపెడి చేయి ॥ ॥ ఇందరికి ॥

- - -